www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శనివారం । 21 । మార్చి । 2026





- ఆర్వో ప్లాంట్‌తో సురక్షిత తాగు నీరు
- ఎదిరలో ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన ఎంపీ డీకే అరుణమ్మ

# వికసిత్ భారత్‌గా ప్రగతి

మిగతా 5లో..



# మంత్రి శ్రీహరి ఇల్లు ముట్టడి

## నెరవేరని ఆశాల ఆశలు ◆ 18 వేలు స్థిర జీతం వేతనమివ్వాలి

**నారాయణ పేట, అక్షిత ప్రతినిధి:**
ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశ వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు పిక్స్ వేతనం నిర్ణయించాలని ఇతర సమస్యల పరిష్కారం కోసం ఎన్ హెచ్ఎంకు సరిపడి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు యువజనుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఇంటిని ముట్టడించి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి, ఉమ్మడి మహబూబ్నగర్ ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి సాధన అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా నాయకులు వెంకటరామిరెడ్డి, మిగతా 2లో..



# ఆందోళన వద్దు సరిపడ స్టాక్

- పారదర్శకంగా గ్యాస్ సిలిండర్ల సరఫరా
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల, అక్షిత ప్రతినిధి:**
ఎల్పిజి గ్యాస్ సిలిండర్ల పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చడానికి, వినియోగదారుల భద్రతను పటిష్టం చేయడానికి ప్రభుత్వం, గ్యాస్ కంపెనీలు కొన్ని కీలక మిగతా 2లో..



# దేశ ప్రగతికి జనగణన కీలకం

- పకడ్బందీగా జనగణన
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**
2027 జనాభా లెక్కలు దేశ అభివృద్ధికి, ప్రభుత్వ పథకాల సమర్థ అమలుకు కీలకమని జిల్లా కలెక్టర్, జనాభా గణన ప్రధాన అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. అధికారులు పూర్తి అవగాహనతో క్షేత్రస్థాయిలో బాధ్యతగా పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో జనాభా గణన-2027ను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి సెక్షన్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు మార్చి 20 నుండి 23 వరకు మూడు రోజుల పాటు ఇళ్ల జాబితా, గృహ గణన (హెచ్ఎల్ ఓ)శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మిగతా 2లో..

- ఘనంగా ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు
- రూపాయి కాయిన్స్‌తో ఈటలకు తులాభారం నిర్వహించిన బీజేపీ నాయకులు

# రూపాయి కాయిన్స్‌తో ఈటలకు తులాభారం



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:**
మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు శామీర్ పేట్ లోని నివాసంలో ఘనంగా జరిగింది. వివిధ జిల్లాల నుండి బీజేపీ నాయకులు భారీ సంఖ్యలో తరలి వచ్చి ఎంపీ ఈటల రాజేందర్‌కు పుష్ప గుచ్చం అందజేసి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ రాజు, మాజీ జడ్పీటీసీ శ్రీరాం శామ్, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు రూపాయి నాణేలతో ఈటలకు తులాభారం నిర్వహించారు. ఒగ్గు డోలు, కోయ మిగతా 2లో..

# మంత్రి శ్రీహరి ఇళ్లు ముట్టడి




**(మొదటిపేజీ తరువాయి)**

గోవింద్ రాజ్,బలరాం,వనపర్తి జిల్లా సిఐటియు నాయకులు నిక్సన్ ఎస్ రాజు,మహబూబ్ నగర్ ఆశా యూనియన్ జిల్లా అద్యక్షులు సావిత్రి ముఖ్య వక్తలు హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశ వర్కర్లు గత 20 సంవత్సరాలు నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు.అయితే వీరి సంక్షేమాన్ని కాపాడడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు.

పని భారం పెరిగిపోతుంది 24 గంటల పాటు పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు కనీస వేతనం కూడా ఇప్పటివరకు నిర్ణయం చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు.2023 సెప్టెంబర్ మాసంలో 15 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్లు నిరవధిక సమ్మె చేస్తున్న సందర్భంగా ప్రభుత్వం గానీ ప్రభుత్వాధికాలిచ్చిన హామిని నేటి వరకు నెరవేర్చలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆశ వర్కర్లకు కనీస వేతనం 18000 ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచి పోయినప్పటికిని ఆశాల సమస్యలు పరిష్కారం చేయడంలో ముందుకు రావడం లేదని అన్నారు.

50 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ 5వేలు, మట్టి ఖర్చులు, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షల రూపాయలు తదితర హామీలు నెరవేరలేదని విమర్శించారు. మహబూబ్ నగర్ ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షులు సావిత్రి, సిఐటియు నారాయణపేట జిల్లా నాయకులు నరహరి మాట్లాడుతూ జనవరి, ఫిబ్రవరి రెండు నెలల పరితోషకాలు వెంటనే చెల్లించాలని అన్నారు. ఆశలకు కేంద్ర ప్రభుత్వం పెంచిన 1500 రూపాయలు పారితోషికాలు వెంటనే అమలు చేయాలని.

2021 జూలై నుండి పెండింగ్లో ఉన్న ఆరు నెలల పిఆర్సి, ఏరియాస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మళ్ళీ కుష్టు వ్యాధి సర్వే, పల్స్ పోలియో ,ఎలక్షన్ డ్యూటీ,ఎగ్జామ్ డ్యూటీ తదితర పెండింగ్ బిల్లు గత 4 సంవత్సరం నుండి పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని సంవత్సరానికి 20 రోజుల వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఆరు నెలలు వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇవ్వాలన్నారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రం మంత్రి శ్రీహరి పిఏకి అందజేశారు.అంతకు ముందు మక్తల్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి మంత్రి వాకిటి శ్రీహరి ఇంటి దగ్గరకు ర్యాలీగా చేరుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డగించగా ఆశాలు పెద్ద పెట్టిన నినాదాలు చేస్తూ బార్కెట్లను తోసుకుంటూ మంత్రి ఇంటి దగ్గరకు చేరుకొని గేట్ ముందు కూర్చొని గంటపాటు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో నారాయణపేట, మహబూబ్ నగర్, వనపర్తి జిల్లాల ఆశ యూనియన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. గోవిందమ్మ, యశోద, ఇందిరమ్మ,సుజాత, లక్ష్మి, ఎస్ పార్వతమ్మ, వెంకటలక్ష్మి, ఫర్జన బేగం, తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రగతికి జనగణన కీలకం

**(మొదటిపేజీ తరువాయి)**

సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా గణన నిర్వహణకు అవసరమైన విధి విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని తెలిపారు.

మొదటి దశగా ఇళ్ల జాబితా (హౌస్ లిస్టింగ్),గృహ గణన మే 11 నుంచి జూన్ 9, 2026 వరకు, రెండో దశగా జనాభా గణన 2027 ఫిబ్రవరిలో నిర్వహిస్తారు. మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారు.జనాభా గణన ద్వారా లభించే గణాంకాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రణాళికలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

ఈసారి జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొబైల్ యాప్ లు,వెబ్ పోర్టల్ ద్వారా గణన చేపడతారని, ప్రజలు స్వయంగా తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు. మొదటి దశలో ఇళ్ల జాబితా, గృహ గణన సందర్భంగా ఇంటి నిర్మాణం, పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, తాగునీరు, మురుగు పారుదల, మరుగుదొడ్లు, వంటగది వంటి సౌకర్యాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్ ఫోన్ , కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 34 ప్రశ్నలపై ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, సీపీఓ కిషన్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.జనాభా గణాంక అధికారి రవీంద్ర నాయక్ మండలాల వారీగా గణన బ్లాకుల విభజన,గణన విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి వి.రామారావు, ఉప గణాంక అధికారి ఎం.రాజేష్, బి. కోటేశ్వరరావు, పర్యవేక్షకులు దున్న శ్యామ్, మండల ప్రణాళికా గణాంక అధికారులు, టెక్నికల్ అసిస్టెంట్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈద్గా వద్ద పటిష్ట బందోబస్తు

### ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

### ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్

**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:**

రంజాన్ పండుగ సందర్భంగా నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని బువ్వమ్మ గుట్ట ఈద్గా వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు.




ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రంజాన్ పండుగను పురస్కరించుకుని జిల్లా పరిధిలోని అన్ని ఈద్గాలు, మసీదుల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేస్తున్నామని, ప్రధాన రహదారులు మరియు చౌరస్తాల్లో ప్రత్యేక పోలీసు పికెట్స్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

అలాగే, పండుగ రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతర పోలీసు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ సోదరభావంతో, పరస్పర గౌరవంతో తమ పండుగలను కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికలలో ఇతరుల మనోభావాలను దెబ్బతీయగల, కించపరిచే పోస్టులు చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియాపై పోలీసు శాఖ నిరంతరం నిఘా ఉంచుతుందని,ఎవరైనా అనుచిత పోస్టులు పెడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సమాజంలో శాంతి భద్రతలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,పోలీస్ శాఖకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఎస్పీతో పాటు డీఎస్పీ నల్లపు లింగయ్య, ఎస్ఐ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్, అధికారులు, ఎంఐఎం కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఆందోళన వద్దు సరిపడ స్టాక్

**(మొదటిపేజీ తరువాయి)**

మార్పులు, నిబంధనలను అమలు చేస్తున్నాయని, వినియోగదారులు వీటిని గమనించి సహకరించవలసిందిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు వినియోగదారులకు సరిపోయేటన్ని ఉన్నాయని, ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఒకసారి గ్యాస్ రీఫిల్ బుకింగ్ చేసుకున్న తర్వాత, తదుపరి సిలిండర్ కోసం బుక్ చేయడానికి కనీసం 45 రోజుల గడువు పాటించాలన్నారు. ఈ కాల పరిమితిలోపు బుకింగ్ చేయడానికి అనుమతి ఉండదన్నారు. 45 రోజుల వరకు ఒక్క సిలిండర్ ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

వినియోగదారులు తమ గ్యాస్ కనెక్షన్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ నుంచి మాత్రమే బుకింగ్ చేయాలని పేర్కొన్నారు. ఇతర నంబర్ల నుంచి చేసే బుకింగ్‌లు పరిగణన లోకి తీసుకోబడవని, ఒకవేళ ఫోన్ నంబర్ మారినట్లయితే, వెంటనే మీ గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి అప్డేట్ చేసుకోవాలని తెలిపారు.ఆయా కంపెనీల వారీగా గ్యాస్ సిలిండర్‌లను బుకింగ్ చేసుకోవడానికి ఇండేన్ 77189 55555, హెచ్ పి 9222201122, భారత్ 7715012345 ఫోన్ నంబర్లకు కాల్ చేసి బుక్ చేసుకోవచ్చున్నారు. సిలిండర్ డెలివరీ సమయంలో మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటిపి నంబర్ ను డెలివరీ సిబ్బందికి తెలియజేసిన తర్వాతే సిలిండర్ ఇస్తారన్నారు. వినియోగదారులు రశీదుపై ఉన్న ధరను మాత్రమే డెలివరీ సిబ్బందికి చెల్లించాలన్నారు. అదనపు రుసుములు అడిగితే ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసిల్దార్ 90103 10309 నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. గ్యాస్ లీకేజీ లేదా ఇతర ప్రమాద సమయాల్లో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1906 కు సమాచారం అందించాలన్నారు.

వినియోగదారులు ఈ నియమాలను పాటిస్తూ, సురక్షితమైన మరియు సులభతరమైన సేవలను పొందవలసిందిగా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## రూపాయి కాయిన్స్‌తో ఈటలకు తులాభారం

**(మొదటిపేజీ తరువాయి)**

నృత్యాలు, డప్పు కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వేల సంఖ్యలో వచ్చిన నాయకులకు, కార్యకర్తలకు ఎంపీ ఆత్మీయంగా పలకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మీ ప్రేమ ఎప్పుడు నాపై ఇలానే ఉండాలని కోరుకుంటునాన్నన్నారు.





## ఘనంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**- సర్పంచ్ మూడవత్ దేశ్య నాయక్**

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** నిరుపేదల సొంతింటి కల సాకారం చేసే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించుకున్న నూతన గృహ ప్రవేశ మహోత్సవం బల్మూరు మండలం బాణాల గ్రామంలో ఘనంగా జరిగింది. టీపీసీసీ ఉపాధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు బాణాల గ్రామ సర్పంచ్ మూడవత్ దేశ్య నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుడు నాగటి సురేష్ ఇల్లు ప్రారంభించారు. కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ. పేదలకు నీడ కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని, ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారంతో నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ మరో కొన్ని రోజుల్లోనే ప్రారంభం కాబోతుందని ఆయన కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి ఇద్దరికీ గాయాలు

**మూడు లక్షల ఆస్తి నష్టం : లింగాల ఎస్సై శ్రీ వెంకటేశ్వర గౌడ్**

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** గ్యాస్ సిలిండర్ పేలి ఇద్దరికీ గాయాలు అయినా సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం సురాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. లింగాల ఎస్సై వెంకటేష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం. సురాపూర్ గ్రామానికి చెందిన ముష్టిపల్లి శ్రీలత భర్త వెంకటస్వామి ఇంటిలో గ్యాస్ సిలిండర్ పేలి మంటలు చెలరేగాయి, దీనితో వెంకటస్వామి కి మరియు వాళ్ళ పెద్ద కొడుకు రాముకు స్వల్ప




కాలిన గాయాలు కాగ, దీనితోపాటు 6 క్వింటాళ్ల బియ్యం, 2 క్వింటాళ్ల జొన్నలు, ఒక రిఫ్రిజిరేటర్, ఒక కూలర్, లక్ష రూపాయల నగదు, బట్టలు మరియు వంట సామాగ్రి అన్ని మంటల్లో కాలిపోయాయి .ఈ కాలిన వాటి విలువ అందాజా రెండు లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఫిర్యాదురాలు ముష్టిపల్లి శ్రీలత ఫిర్యాదు మేరకు లింగాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై శ్రీ వెంకటేశ్వర గౌడ్ . తెలిపారు. ఈ సంఘటన స్థలము దగ్గరికి గ్రామ సర్పంచి శేఖర్. మరియు మాజీ ఎంపిటిసి విష్ణు యాదవ్. మాజీ సర్పంచ్ బాత్క లక్ష్మమ శ్రీనివాస్ యాదవ్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ నాయకులకు ఘన సన్మానం

**జిల్లా ప్రధాన కార్యదర్శులుగా షేక్ అబ్దుల్ ముఖీద్, జాధవ్ లోకేందర్, ఎక్సిక్యూటివ్ సభ్యుడుగా పెందుర్ ప్రకాష్**

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ గురువారం ప్రకటించిన జిల్లా కార్యవర్గంలో కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు షేక్ అబ్దుల్ ముఖీద్, జాధవ్ లోకేందర్, ఎక్సిక్యూటివ్ సభ్యుడుగా పెందుర్ ప్రకాష్లు నియమితు లైన అయ్యారు. శుక్ర వారం జైనూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్, మాజీ వైస్ ఎంపిపిలు చిర్లే లక్ష్మణ్, షేక్ రషీద్, ఆత్మారామ్, జైనూర్ సిర్పూర్ యు, లింగాపూర్ నాయకులతో కలిసి వారికి శాలువాతో కప్పి ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్ సిర్పూర్ యు, లింగాపూర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# చెన్నంపల్లి గ్రామ పంచాయతీలో రూ.7 లక్షల నిధులు దుర్వినియోగం

◆ **వారం రోజులైనా కార్యదర్శిపై చర్యలు శూన్యం**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:**

లబ్దిదారులకు చెందాల్సిన నిధులు, పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు మొత్తం రూ.7.78 లక్షల నిధులను పంచాయతీ కార్యదర్శి స్వాహా చేసిన ఘటన మండలంలోని చెన్నంపల్లి గ్రామ పం చాయతీలో ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామ పంచాయతీ ఆవరణలో గత వారం రోజుల క్రితం నిర్వహించిన గ్రామసభలో కార్యదర్శి బాగోతం బయటపడింది. రెండేళ్లుగా పంచాయతీకి పాలక వర్గం లేకపోవడం, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు మాత్రమే కార్యకలాపాలు నిర్వహించారు. అయితే పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న నిజామోద్దీన్ గుట్టు చప్పుడు కాకుండా నిధులు కాజేశారని గ్రామ సభలో గ్రామస్తులు లేవనెత్తారు. పంచాయతీలో వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించి ఒక్కో మరుగుదొడ్డికి ప్రభుత్వం రూ.12 వేల చొప్పున మంజూరి చేసింది. ఈ విషయాన్ని కార్య దర్శి లబ్ధిదారులకు తెలియకుండా ఇందుకు సంబం ధించిన రూ.5,81,600 లక్షలను బ్యాంక్లో తన పేరుపై, ఇతరుల పేరుపై ఖాతాలో జమ చేసుకొని స్వాహా చేశాడు. ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులకు సంబంధించిన రూ.1.97 లక్షలను కాజేశాడు. ప్రస్తుతం గ్రామ పంచాయతీలో రూ.2 లక్షలు నిల్వ ఉండగా వాటిని కూడా స్వాహా చేసే ప్రయత్నం చేయడంతో గుట్టురట్టయ్యింది. దుర్వినియోగం చేసిన




నిధులను చెల్లిస్తానని గ్రామ సభలో కార్య దర్శి లిఖిత పూర్వకంగా ఇవ్వడం గమనార్హం. కార్య దర్శిపై శాఖా పరమైన చర్యలు తీసుకొని, స్వాహా చేసిన నిధులను రికవరి చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గత వారం రోజుల క్రితం నిధులు స్వాహా అయినట్లు అధికారుల దృష్టికి గ్రామస్తులు తీసుకుపోయిన ప్పటికీ పంచాయతీ కార్యదర్శి పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

**అధికారుల దృష్టికి తీసుకెళ్లాం: ఎంపీడీవో చంద్రశేఖర్**

లింగాల మండలం చెన్నంపల్లి పంచాయతీ కార్యదర్శి నిధుల దుర్వినియోగం చేసినట్లు తన దృష్టికి వచ్చిందని ఎంపీడీఓ చంద్రశేఖర్ తెలిపారు. ఇప్పటికే ఈ విషయంలో గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారని, త్వరలో విచారణ చేపడుతామని ఎంపీడీఓ పేర్కొన్నారు.

## పదవ తరగతి స్పాట్ బకాయిలు చెల్లించండి

**జిల్లా పిఆర్టియు తెలంగాణ అసోసియేట్ అధ్యక్షులు రాముడు నాయక్**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:**



గత సంవత్సరము 10వ తరగతి స్పాట్ బకాయిలను వెంటనే చెల్లించాలని జిల్లా పిఆర్టియు తెలంగాణ అసోసియేట్ అధ్యక్షులు రాముడు నాయక్, గౌరవాధ్యక్షులు ఆమర సింహారెడ్డి, జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మహిళా అధ్యక్షులు శ్రీమతి పుష్పవతి , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సాయిరెడ్డి పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ఎనిమిది సంవత్సరాల నుంచి పదవ తరగతి స్పాట్ రేట్లను ప్రభుత్వం పెంచలేదని , అదేవిధంగా స్పాట్ సెంటర్లలో ఉపాధ్యాయులకు కనీస వసతులు కల్పించాలని , జిల్లా అధికారులను కోరారు. గత రెండు మూడు సంవత్సరాల నుంచి ఇంటర్మీడియట్ స్పాట్ రేట్లను ప్రభుత్వం పెంచుతూ వస్తుంది , కానీ అదే పదవ తరగతి స్పాట్రేట్లను పెంచడం లేదు . మరియు దానికి సంబంధించిన వాటికి బకాయిలు పెట్టడం జరుగుతుంది . కావున తక్షణమే ప్రభుత్వం స్పాట్రేట్ను పెంచుతూ గత సంవత్సరం బకాయిలను విడుదల చేయాలి. వచ్చేనెల 1వ తేదీన ప్రారంభమయ్యే స్పాట్ కేంద్రాలకు స్పెషల్ అసిస్టెంట్లుగా నియమింపడే ఎస్" జి టి ఉపాధ్యాయులకు దినసరి కూలీల కంటే తక్కువ రేట్లు ఉన్నాయని, అదేవిధంగా ఏకోపాధ్యాయ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను స్పెషల్ అసిస్టెంట్లుగా వేయరాదని, మరియు జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న ఉపాధ్యాయులను మాత్రమే స్పెషల్ అసిస్టెంట్లు గ తీసుకోవాలని వారు కోరారు. ఈ ప్రకటన జారీ చేసిన వారిలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శివరామకృష్ణ గౌడ్, జిల్లా ట్రెజరర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## లేబర్ కార్డు ప్రభుత్వ ఉద్యోగి తప్ప అందరూ సద్వినియోగం చేసుకోవాలి

**అపాయిపల్లి సర్పంచ్ విజయకృష్ణ**

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** లేబర్ కార్డు ప్రభుత్వ ఉద్యోగి తప్ప అందరూ సద్వినియోగం చేసుకోవాలని అపాయిపల్లి సర్పంచి విజయ కృష్ణ సూచించారు. శుక్రవారం లింగాల మండల పరిధిలోని అపాయి పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో లేబర్ కార్డు అప్లై కార్యక్రమం స్వీకారమ్ చుట్టారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ కార్డు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా మార్పులు చేసి ప్రమాద భీమా 10 లక్షలుపెంచి వారిలో భరోసా ఇచ్చారని అన్నారు. లేబర్ కార్డు వల్ల ఉపయోగాలు తెలంగాణ రాష్ట్ర మొత్తం వ్యాప్తి చేయడం జరిగింది. ఇందులో భాగంగా అచంపేట్ శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు అప్పయిపల్లి గ్రామంలో లేబర్ కార్డు అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి. అనంతరం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి లేబర్ కార్డు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగిలి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా..

**వికారాబాద్, అక్షిత బ్యూరో:** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు సాకేత్ నగర్, కమల నగర్ లో మురుగనీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నందున మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తున్నందున విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ విజయలక్ష్మి విజయకుమార్ దగ్గరుండి అంతర్గత డ్రైనేజీ కాలువలకు మరమ్మతులు చేయించారు. పేరుకపోయిన మురుగు నీటిని తొలగించి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత ఉండేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. నిత్యం డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా



నడిచేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. అదేవిధంగా సాకేత్ నగర్, కమల నగర్ కాలనీలో కాలనీ వాసులకు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని 15వ వార్డ్ కౌన్సిలర్ విజయలక్ష్మి విజయకుమార్ తెలియజేశారు. కాలనీలో మంచి నీళ్ల సమస్య, విద్యుత్ లైట్ల సమస్యలను రాకుండా చూసు కుంటామని 15వ వార్డ్ కౌన్సిలర్ విజయలక్ష్మి విజయకుమార్ తెలియజేశారు కౌన్సిలర్ వెంట అధ్యక్షులు ఉదయ్ రావు, కాలనీ వాసులు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# నాగారం మండల వ్యాప్తంగా ఘనంగా ఉగాది పర్వదినం

**సాంప్రదాయబద్ధంగా పంచాంగ శ్రవణంతో కొత్త సంవత్సరానికి స్వాగతం**

**వచ్చే ఉగాది వరకు ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్ష**

**ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని శుభాకాంక్షలు**

**ప్రతి పది ఇళ్లకు ఒక మొక్క నాటాలని సర్పంచ్‌ల సూచన**




**నాగారం, అక్షిత న్యూస్:** మండల పరిధిలోని 14 గ్రామపంచాయతీలలో ఉగాది పర్వదినం ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించబడింది. ప్రతి గ్రామంలో ప్రజలు సంప్రదాయబద్ధంగా ఉగాది వేడుకలను జరుపుకుంటూ కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్ లు ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఉగాది పండుగను అందరూ సంతోషంగా జరుపుకున్నట్లే, వచ్చే ఉగాది వరకు గ్రామ ప్రజలంతాసుఖసంతోషాలతో, ఐక్యతతో జీవించాలని ఆకాంక్షించారు. ఉగాది మన జీవితాలకు కొత్త ఆరంభానికి ప్రతీక అని, ఈరోజు మనం చేసుకునే సంకల్పాలు సంవత్సరం పొడవునా మనకు మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. గ్రామాలలో ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. పండుగ రోజున కనిపించిన ఈ ఆనంద వాతావరణ సంవత్సరం అంతా కొనసాగాలని వారు అభిలాషించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధిపై కూడా సర్పంచ్ లు దృష్టి సారించారు. గ్రామ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు వంటి అంశాలలో ప్రజలు సుఖంగా పాల్గొనాలని కోరారు. 10 ఇంటిలో ఒక మొక్క నాటాలని, గ్రామాన్ని పచ్చగా మార్చాలని సూచించారు. యువత గ్రామ అభివృద్ధికి ముందుండి పనిచేయాలని, రైతులు అభివృద్ధి దిశగా నూతన పద్ధతులను అవలంబించాలని తెలిపారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని, విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కష్టపడి చదవాలని సర్పంచ్ లు సూచించారు. గ్రామాలలో సామరస్య వాతావరణం నెలకొల్పుతూ కులముల వేదాలను పక్కనపెట్టి అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. అలాగే పేదల పట్ల సానుభూతి చూపాలని, అవసరమైన వారికి సహాయం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రతి ఒక్కరు పొందేలా సహకరించాలని, గ్రామసభలలో పాల్గొని అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఈరోజు ఉగాది పండుగను ఆనందంగా జరుపుకున్నట్లే వచ్చే ఉగాది వరకు ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో జీవించాలని హృదయపూర్వకంగా కోరుతూ ఆయా గ్రామాల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాలు అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలల్లో వర్ధమానకోట సర్పంచ్ ఆకుల బుచ్చిబాబు, లక్ష్మాపురం సర్పంచ్ గుగులోత్ రవీందర్ నాయక్, ఫణిగిరి సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి, నాగారం బంగ్లా సర్పంచ్ బయ్యం సుజాత వెంకన్న, ఈటూరు సర్పంచ్ వంగూరి దామోదర్, పస్తాల సర్పంచ్ బుక్క శ్రీనివాస్, పసునూరు సర్పంచ్ కమటం సునీత శ్రీను, మామిడిపల్లి సర్పంచ్ అంబటి శ్రీనివాస్, మాచిరెడ్డిపల్లి సర్పంచ్ వడ్డే వెంకన్న, పేరబోయినగూడెం సర్పంచ్ గండమల్ల లక్ష్మయ్య, డి. కొత్తపల్లి సర్పంచ్ దోమలపల్లి సంధ్య గోవర్ధన్, నాగారం సర్పంచ్ గుంటకండ్ల రామచంద్రారెడ్డి, నరసింహులగూడెం సర్పంచ్ తరాల అంజి ఆయా గ్రామాలకు సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు గ్రామాల పెద్దలు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సంక్షేమ నిధికి లక్ష రూపాయల చెక్కు అందించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన "జర్నలిస్టు సంక్షేమ నిధికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఉదారంగా సహాయం అందించారు. గతంలోనే ప్రతి నెల లక్ష రూపాయలు ఈ నిధికి విరాళంగా అందజేస్తానని ప్రకటించిన ఎమ్మెల్యే, ఆ మాటను నిలబెట్టుకుంటూ ఉగాది పండుగ సందర్భంగా తొలి విడతగా లక్ష రూపాయల చెక్కును జర్నలిస్ట్ ప్రతినిధులకు అందజేశారు.

ఉగాది పర్వదినాన్ని పురస్క రించుకుని జర్నలిస్టు మిత్రులు ఎమ్మెల్యేని వారి క్యాంప్ కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు జర్నలిస్టుల సంక్షేమం కోసం



ప్రత్యేకంగా నిధిని ఏర్పాటు చేసినట్లు, అలాగే ఆ నిధికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేసినట్లు ఎమ్మెల్యేకి వివరించారు. నిధి నిర్వహణ, వినియోగ విధానం గురించి కూడా వివరంగా తెలియజేశారు. జర్నలిస్టుల ప్రతిపాదనలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి గతంలో ఇచ్చిన హామీ ప్రకారం లక్ష రూపాయల చెక్కును జర్నలిస్టు ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలు ప్రజాస్వామ్యానికి ఎంతో ముఖ్యమన్నారు. ముఖ్యంగా ఆపత్కాలంలో లేదా అనారోగ్య పరిస్థితుల్లో జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందించడానికి ఈ సంక్షేమ నిధి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నిధిని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి నిజంగా అవసరమైన వారికి ఉపయోగపడేలా చూడాలని ఆయన సూచించారు. జర్నలిస్టుల



ఐక్యతతో ఈ నిధి మరింత బలపడుతుందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన చేస్తున్న సహాయం జర్నలిస్టులకు భరోసాను కలిగిస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టు సోదరులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, నాయకులు మైత్రి యాదయ్య, జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్, కార్యదర్శి మల్లు మధుసూదన్ రెడ్డి, సభ్యులు సతీష్ కుమార్ రెడ్డి, ఏబీఎన్ సంతోష్ కుమార్, పల్లె ముని యాదయ్య, రఘు, రాఘవేందర్, రవి కుమార్, తిరుపతయ్య, కేశవులు, సతీష్ శ్రీకాంత్ మరియు జర్నలిస్టులు, సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విప్‌గా ఎమ్మెల్యే యెన్నం

**హర్షం వ్యక్తం చేస్తున్న పార్టీ శ్రేణులు**



**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి:** మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ లెజిస్లేటివ్ అసెంబ్లీలో ప్రభుత్వ విప్‌గా నియమిస్తూ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు అధికారిక ప్రకటన వెలువడింది. ప్రభుత్వ విప్‌గా నియమితులైన యెన్నం శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీలో ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. సభలో ప్రభుత్వానికి సంబంధించిన శాసనసభ కార్యక్రమాలు సజావుగా కొనసాగేందుకు విప్‌గా ఆయన బాధ్యతలు నిర్వర్తించనున్నారు. అలాగే పార్టీ ఎమ్మెల్యేల మధ్య సమన్వయం సాధిస్తూ ప్రభుత్వానికి బలం చేకూర్చే దిశగా వారు కృషి చేయనున్నారు. ఈ నియామకం పట్ల మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాకు చెందిన నాయకుడికి ఇలాంటి కీలక పదవి దక్కడం గర్వకారణమని పేర్కొన్నారు. యెన్నం శ్రీనివాస్ రెడ్డి తమ రాజకీయ అనుభవం, ప్రజలతో ఉన్న అనుబంధం, సేవా దృక్పథంతో ఈ బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన పదవీకాలంలో మహబూబ్‌నగర్ జిల్లాకు మరింత అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్‌గా ఆయన నియామకం రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా అభివర్ణించారు. వారు గతంలోనూ ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందారు. ఇప్పుడు ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు చేపట్టడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాసేవకు మరింత అవకాశాలు లభించనున్నాయి. ఈ నియామకం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాల్లో మునిగిపోయాయి. పలుచోట్ల నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచుకున్నారు.

## ప్రభుత్వ వీప్ వీరేశంను ఘనంగా సన్మానించిన ఉరుమడ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చిట్యాల, అక్షిత న్యూస్:** నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను శాసనసభ ప్రభుత్వ వీప్‌గా నియమించిన సందర్భంగా, ఉరుమడ్ల కాంగ్రెస్ పార్టీ తరఫున ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించరు. ఈ



సందర్భంగా నాయకులు వీరేశంకి శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పల్లపు బుద్ధుడు , పోలగోని నరసింహ, ఉరుమడ్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు గారు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు జన్నపాల శ్రీను, మేడబోయిన స్వాతి శ్రీను, కాంగ్రెస్ నాయకులు గుత్తా రవీందర్ రెడ్డి, పల్లపు రామకృష్ణ, రూపని రవి, మరియు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మామిడి వెంకన్న



**ఖమ్మం,అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీని ప్రకటించారు. నేలకొండపల్లి కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా మామిడి వెంకన్న మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి కి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణకి కృతజ్ఞతలు తెలిపారు.



# వికసిత్ భారత్‌గా ప్రగతి

**ఆర్వో ప్లాంట్‌తో సురక్షిత తాగు నీరు**

**ఎదిరలో ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన ఎంపీ డీకే అరుణమ్మ**


**హాజరైన అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, కక్కునూరు వెంకటేష్ గుప్తా, డాక్టర్ విజయకుమార్**

**బిజెపి మండల అధ్యక్షులు ఏదిర రాజు, గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం చౌదర్ గూడ మండలంలోని ఎదిర గ్రామంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ 6.5 లక్షల రూపాయలతో నిర్మించిన ఆరో ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ మాట్లాడుతూ వికసిత్ భారత్‌గా అభివృద్ధి చెందాలంటే గ్రామాల అభివృద్ధి ఇన్ఫ్రాస్ట్రక్చర్ రోడ్లు విద్యుత్, పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలు ఇవన్నీ ఉన్నప్పుడే గ్రామం అభివృద్ధి చెందిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామాలకు ఇస్తున్న నిధులతోనే గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని మనందరం సమిష్టిగా పని చేసినప్పుడే గ్రామ అభివృద్ధితో పాటు దేశ అభివృద్ధి చెందుతుందని అన్నారు అలాగే తంగడపల్లి బ్రిడ్జి నిర్మాణం ఫ్లడ్ రిలీఫ్ నివారణ నిధులతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎంపి అరుణమ్మ. ఈ కార్యక్రమంలో దుష్యంత్ రెడ్డి, చెంది మహేందర్ రెడ్డి, కందూర్ మనోహర్ రెడ్డి, జి శివారెడ్డి, మచ్చ సుధాకర్ రావు ,మాజీ అధ్యక్షులు బోయ కురుమయ్య ,బోయ శంకర్, పర్వతాపూర్ సర్పంచ్ బోయ అశోక్ డిప్యూటీ సర్పంచ్ వార్డు సభ్యులు మహిళలు బిజెపి వివిధ మండలాల అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, అక్షిత న్యూస్:** కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామం బొంగం మోగులయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని పంజుగుల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్



భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు వారి పెద్దబాబు చదువుకు సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దారమోని గణేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు ఖాజా,రోడ్డ ప్రభాకర్, ముచ్చింతల వెంకటయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి కాంపల్లి వెంకటయ్య, రామస్వామి, హనుమకొండ సత్యం, ఆంధ్రయ్య, నాని,సత్యం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో మాదిగలు,ముస్లింలకు అన్యాయం

**నాగర్కర్నూల్, అక్షిత ప్రతినిధి:**
నాగర్ కర్నూల్ జిల్లా కమిటీలో మాదిగలు మరియు ముస్లింలకు జిల్లా మంత్రి,ఎమ్మెల్యేలు అన్యాయం చేయడం సరికాదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు సౌట కాశీం అన్నారు.జిల్లా కమిటీలో మొత్తం 32 మందిలో 10 మంది రెడ్డిలకు, 2 వెలమాలకు ప్రాతినిధ్యం కల్పించిన పార్టీ జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు ఒక్కరికి మరియు ముస్లింలకు అసలు ప్రాతినిధ్యం కల్పించలేదని అన్నారు.జిల్లాలో 5 శాతం ప్రాతినిధ్యం లేని రెడ్డిలకు 10 పదవులు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ,12 శాతం జనాభా కలిగిన మాదిగలకు ఒక్కరికే పదవి ఇవ్వడం బట్టి కాంగ్రెస్ పార్టీ రెడ్డీలా పార్టీనే అని మరోసారి నిరూపణ అయిందని అన్నారు.కాంగ్రెస్ అధిష్టానం వైఖరి మార్చుకోకపోతే రాబోయే ఎన్నికల్లో సత్తా చూపుతామని అన్నారు.

# పస్తాల గ్రామంలో ఘనంగా కబడ్డీ క్రీడోత్సవాలు

- స్నేహిత యువజన సంఘం ఆధ్వర్యంలో క్రీడోత్సవాల నిర్వహణ
- యువతలో పోటీ స్ఫూర్తిని పెంచిన ఉగాది క్రీడా సంబరాలు
- ఆదర్శ యువజన సంఘం జట్టు ప్రథమ బహుమతి సాధన
- రోలెక్స్ యువజన సంఘం జట్టు ద్వితీయ బహుమతి గెలుపు



**నాగారం,అక్షిత న్యూస్:** మండల పరిధిలోని పస్తాల గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని పూలగడ్డ స్నేహిత యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామస్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఉగాది పండుగ సందర్భంగా క్రీడోత్సవాలు యువతలో పోటీస్ఫూర్తిని పెంపొందించడంలో కీలకపాత్ర పోషించాయి. ఈ క్రీడోత్సవాలకు గ్రామంలోని యువకులు, జట్లుగా పాల్గొని మరింత రసవత్తంగా పోటీకి దిగాయి. సాయంత్రం ప్రారంభమైన పోటీలు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. ప్రతి మ్యాచ్ లో ఆటగాళ్లు తమ శక్తి సామర్థ్యాలను పూర్తిగా వినియోగిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ముఖ్యంగా కబడ్డీ ఆటల్లో చూపిన చాతుర్యం, వేగం, సమన్వయం ప్రేక్షకులను ఉత్సాహపరిచింది. పోటీలలో ఆదర్శ యువజన సంఘం జట్టు అద్భుతమైన ఆట తీరు, సమిష్టి కృషితో ఇతర జట్లపై ఆధిపత్యం చెలాయిస్తూ ప్రథమ బహుమతిని కైవసం చేస్తుంది. జట్టు సభ్యుల మధ్య ఉన్న సమన్వయం, దూకుడు ఆట తీరు అందర్నీ ఆకట్టుకుంది. ద్వితీయ స్థానం కోసం జరిగిన పోటీలు రోలెక్స్ జట్టు మంచి పోరాటం చేసి ద్వితీయ బహుమతిని సాధించింది. తృతీయ స్థానాన్ని పూలగడ్డ స్నేహితుల సంఘం జట్టు గెలుపొందగా, చతుర్ధ స్థానాన్ని నవశక్తి యువజన సంఘం జట్టు దక్కించుకుంది. విజేత జట్లకు గ్రామ పెద్దలు, నిర్వాహకులు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ యువత క్రీడల వైపు మళ్ళించడం చాలా ఆనందకరమని, క్రీడల ద్వారా ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన పెరుగుతాయని తెలిపారు. ఇలాంటి క్రీడోత్సవాలను తరచూ నిర్వహించాలని అవసరాన్ని వారు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన సంఘం నాయకులు, గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆటగాలను ఉత్సాహపరిచారు. క్రీడా ప్రాంగణాన్ని మొత్తం ఉత్సాహ భరిత నినాదాలతో మార్మోగించి, ప్రేక్షకులు ఆటగాళ్లకు చప్పట్లతో ప్రోత్సహిస్తూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించారు. ఈ కబడ్డీ క్రీడోత్సవాలు పస్తాల గ్రామంలో యువతలో ఐక్యత, స్ఫూర్తిని పెంపొందించి ఈ కార్యక్రమం గ్రామంలో చిరస్మరణీయంగా నిలిచేయాల విజయవంతంగా ముగిసింది.

## నాగారంలో ఘనంగా యాసంగి పంట (కొత్తలు) పండుగ సంబరాలు

**పాతకాలపు పంట పండుగను పునరుద్ధరించిన వార్డ్ మెంబర్ చిప్పలపెల్లి ఎల్లమ్మ**

**జానపద గీతాలతో అలరించిన రోకండ్లతో వడ్లు దంచే కార్యక్రమం**

**గ్రామీణ సంస్కృతిని చాటిచెప్పిన కొత్తల పండుగ వేడుక**

**పాత తరం జ్ఞాపకాలను కొత్త తరానికి చేరవేసిన సంబరాలు**





**నాగారం, అక్షిత న్యూస్:** మండల కేంద్రంలోని నాగారం గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రత్యేకగా నిలిచే "యాసంగి వరి పంట సంబరాలు" (కొత్తలు) గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ చిప్పలపెల్లి ఎల్లమ్మ అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. గతంలో పూర్వీకులు పాటించిన పంట పండుగ ఆచారాలను తిరిగి ప్రాచుర్యంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో చిప్పలపెల్లి ఎల్లమ్మ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం ప్రత్యేకంగా నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా గ్రామములోని మహిళలు, పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ పద్ధతులను ప్రతిబింబించేలా, (కొత్తలు) పండుగను ఘనంగా నిర్వహించారు. యాసంగి పంట ఇంటికి వచ్చిన సందర్భాన్ని పండుగలా భావిస్తూ ఇంటి ముంగట వడ్లను ఎండబోసి, ఇల్లు శుభ్రపరిచి, ముగ్గులతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో చిప్పలపెల్లి వీరమ్మ, చిప్పలపెల్లి నాగమ్మ, చిప్పలపెల్లి దనమ్మ, పి. మరియమ్మ, ఎం. సోమక్క, సిహెచ్. సంతోష, సిహెచ్. తిరుపమ్మ, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్‌కు తప్పిన ప్రమాదం

**తన చాంబర్లో విధులు నిర్వహిస్తుండగా పైకప్పు పెచ్చులూడి పడడంతో ఊపిరి పిలుచుకున్న తాసిల్దార్**

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** లింగాల తాసిల్దార్ కార్యాలయం స్థితిల వ్యవస్థకు చేరుకుంది. గతంలో ఎంపీడీవో కార్యాలయం ఉండగా, ఎంపీడీవో కార్యాలయానికి కొత్త భవనం నిర్మించారు. వేరే పక్కన స్థితిలో ఉన్నటువంటి తాసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో బార్ఫి లోకి మార్చారు. గత పది సంవత్సరాల నుండి తాసిల్దార్ కార్యాలయం ఈ యొక్క భవనంలోని నిర్వహిస్తున్నారు. శుక్రవారం తాసిల్దార్ బి వెంకటేష్ విధులకు హాజరై త న చాంబర్లో సీట్ పై కూర్చుని విధులు నిర్వహిస్తుండగా ఒక్కసారిగా పైకప్పు పెచ్చులూడి వారి ముందు భాగంలో పడడంతో తాసిల్దార్ ఊపిరి పీల్చుకున్నారు. ఒకవేళ తనపై పైకప్పు పెచ్చులూడి పడితే ప్రమాదం జరిగి ఉండేది. ఒక్కసారిగా తాసిల్దార్ కార్యాలయంలోని సిబ్బంది అందరూ అవ్వక్కయ్యారు. అదేవిధంగా ఏ ఆర్ ఐ గది కూడా అలాగే ఉంది. అన్ని గదులు కూడా ప్రమాదకరంగానే ఉన్నాయి. ప్రమాదం జరగకపోతే ప్రభుత్వం నూతన భవనం ఏర్పాటు చేయాలని అధికారులు కోరుతున్నారు. తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించాలంటే బిక్కు బిక్కు మంటు విధులు నిర్వహించాల్సి వస్తుందని తాసిల్దార్ కార్యాలయం అధికారులు కోరుతున్నారు . ఇప్పటికైనా తాసిల్దార్ కార్యాలయం నూతన భవనం ఏర్పాటు చేయాలని కార్యాలయంలోని సిబ్బంది కోరుతున్నారు.





# కిషన్‌గూడలో చలివేంద్రం ప్రారంభం

### - గ్రామ సర్పంచ్ లావుడియా లచ్చి బాయి



**జడ్చర్ల,అక్షితన్యూస్:** నవాబుపేట మండలంలో కిషన్ గూడ, గుబ్బడిగుచ్చ తండా ప్రజల మరియు గ్రామం నుండి రాకపోకలు ప్రయాణించే ప్రజల ఎండాకాలం తీవ్రతను ముందుగానే గుర్తించి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాలనే లక్ష్యంతో చలివేంద్రం ఏర్పాటు చేసిన తొలి గ్రామంగా కిషన్ గూడ గుర్తింపు పొందింది. గ్రామ సర్పంచ్ లావుడియా లచ్చి బాయి ప్రేమ్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం గ్రామంలో శుభ సందర్భంగా నిలిచింది. ప్రతి సంవత్సరం వేసవి కాలంలో మండల వ్యాప్తంగా తాగునీటి కొరత, భూగర్భ జలాల తగ్గుదల, బోర్లు ఎండిపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఎదురవు తున్నాయి. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో ప్రయాణికులు, కూలీలు, రైతులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తుమ్మల రాజు యాదవ్,వార్డు సభ్యులు బాదావత్ రాందాస్, లావుడియా కల్పన-రాగ్య, సభావత్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ చెన్నయ్య, చిగుర్లపల్లి వీరేశ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తుమ్మల గోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ చెన్నయ్య, యారా రాజు, తుమ్మల శేఖర్, తండా వాటర్ మెన్ లక్ష్మణ్, ఎల్.రామ్లాల్, బాలయ్య గ్రామ నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ సందర్భంగా సర్పంచ్ లావుడియా లచ్చి బాయి ప్రేమ్ కుమార్ నాయక్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి ముందస్తుగా చర్యలు తీసుకోవడం గ్రామ పంచాయతీ బాధ్యత అని తెలిపారు. వేసవి కాలంలో ఎవరూ తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.

# ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు సకల సౌకర్యాలు

### మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్



**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడానికి వీలుగా ఈద్గా వద్ద అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ ఆకాష్ , వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ తెలిపారు. శుక్రవారం వారు మున్సిపల్ కమిషనర్ గజానంద్, కౌన్సిలర్ లు చిలువేరు వెంకటేశ్వర్లు, సాలం బీన్ అహ్మద్, మైనార్టీ నాయకులతో కలిసి ఈద్గా ప్రాంగణాన్ని సందర్శించి, జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ రోజున నమాజ్ కోసం వచ్చే వేలాది మంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ యంత్రాంగం తరపున పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున భక్తుల సౌకర్యార్థం ఈద్గా ప్రాంగణమంతా షామియానాలు ఏర్పాటు చేస్తున్నామని, చల్లని తాగునీటి కేంద్రాలను అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు. ఈద్గా పరిసరాలను మున్సిపల్ సిబ్బందితో పూర్తిస్థాయిలో శుభ్రం చేయించి, బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు అవసరమైన చోట చదును చేయిస్తున్నామని వివరించారు. ముస్లిం సోదరులందరూ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, మున్సిపల్ పాలకవర్గం మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉస్మానియా మస్జీద్ అధ్యక్షుడు అహ్మద్ బిన్ అబ్దుల్లా, నాయకులు సయ్యద్ ఆన్సర్, నిసార్, అబ్దుల్ రహమాన్, సమద్ సయ్యద్, అమర్ బీన్ అహ్మద్, జవిద్, షబ్బీర్, సల్మాన్ ఖాన్, మతిన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అటకెక్కిన హామీలు : నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

### రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో బీజేపీ నిరసన దీక్ష

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ అధ్యక్షతన నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, కేఎస్. రత్నం, మాజీ ఎమ్మెల్యే, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, శ్రీరాములు యాదవ్, డి, పోరెడ్డి నరసింహా రెడ్డి, అంజన్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా బీజేపీ నాయ కుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ఆరు గ్యారెంటీల పేరుతో వందలాది హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రెండు సంవత్సరాలు గడిచినా వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా మహిళలకు, యువకులకు, రైతులకు, పేదలకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన పేర్కొన్నారు. లక్షల కోట్ల రూపాయల బడ్జెట్‌లు ప్రవేశపెడుతున్నామని చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం, ఇచ్చిన హామీలకు తగిన విధంగా నిధులు కేటాయించడంలో ఘోరంగా విఫలమైందని ఆయన తెలిపారు. ప్రతి సందర్భంలో కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం ద్వారా బాధ్యత తప్పించుకోవాలని ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రధానంగా తోడ్పడుతున్న రంగారెడ్డి జిల్లాకు తగిన న్యాయం జరగడం లేదని, ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన నీటి సమస్యను పరిష్కరించ డంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. జిల్లాలోని భూములను అమ్ముకుని ప్రభుత్వాన్ని నడిపిస్తున్న పరిస్థితి ఉందని, అయినప్పటికీ జిల్లా అభివృద్ధి విషయంలో ఎటువంటి పురోగతి కనిపించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే తన హామీలకు తగిన బడ్జెట్ కేటాయింపులు చేసి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గం నుండి దేపల్లి అశోక్ గౌడ్, నరసింహా గౌడ్, నాగరాజు చారి, శివలింగం, మల్లేష్, శ్రీశైలం రాఘవేందర్, శ్రీశైలం గౌడ్ సాయి తదితరులు పాల్గొన్నారు. జిల్లా, మండల, రాష్ట్ర స్థాయి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా ప్రయోజనాలే పరమావధి

### రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా 2026-27 బడ్జెట్

### తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కేశంపేట మాజీ జడ్పీటిసి

### కాంగ్రెస్ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు



**షాద్‌నగర్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో, రికార్డు స్థాయి పెట్టుబడులను ఆకర్షిస్తూ ముందుకు సాగుతు. ప్రజలు చెల్లించే ప్రతి పైసాకు కాపలాదారులుగా ఉంటూ, వారి అభ్యున్నతి కోసమే ఈ బడ్జెట్‌ను అత్యంత చిత్తశుద్ధితో రూపొందించారని కేశంపేట మాజీ జెడ్పీటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రవన్ రెడ్డి అన్నారు

2025-26 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ అద్భుతమైన ప్రగతిని సాధించిందనీ దేశ జీడీపీ వృద్ధి రేటు 9.8 శాతం నుండి 8 శాతానికి తగ్గి మందగమనంలో ఉన్నప్పటికీ, తెలంగాణ వృద్ధి రేటు 10.6 శాతం నుండి 10.7 శాతానికి మెరుగు పడటం విశేషం అని పేర్కొన్నారు. ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర జీఎస్‌డీపీ 17,82,198 కోట్ల రూపాయలకు చేరిందనీ అన్నారు.

దేశ సగటు వృద్ధి రేటు కంటే తెలంగాణ 2.7 శాతం అధిక వృద్ధిని నమోదు చేసిందనీ, దేశ జీడీపీలో మన రాష్ట్రం 5 శాతం వాటాతో బలమైన గ్రోత్ ఇంజిన్‌గా నిలుస్తోందనీ వివరించారు. మన ప్రభుత్వ ఆర్థిక విధానాలు సరైన దిశలో సాగుతున్నాయనడానికి ఈ గణాంకాలే నిదర్శనం అని పేర్కొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా ఎన్నికైన మల్లయ్య

### శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధిష్టా నమ్ మేరకు లింగాల మండలం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ రాయవరం మల్లయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా ఎంపిక కావడం పట్ల లింగాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి శాలువాలతో పూల మాలతో సత్కరించారు .

# దేవరకద్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

**దేవరకద్ర,అక్షిత న్యూస్:** దేవరకద్ర సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పనకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దేవరకద్ర సాంఘిక సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మౌలిక వసతులు పరిశీలించారు. కంప్యూటర్ రూమ్‌ను సందర్శించి ఎన్ని కంప్యూటర్‌లు





పని చేస్తున్నాయి తెలుసు కున్నారు. అనంతరం తరగతి గదులు, డార్మి టరీ, డైనింగ్ హాల్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనం రుచి చూశారు. అద్దె భవనంలో నిర్వహిస్తున్న పాఠశాలలో కొన్ని గదుల్లో తగినన్ని ప్యాన్‌లు పని చేయక పోవడం కలెక్టర్ గమనించారు. విద్యార్థులకు వేసవిలో ఇబ్బంది లేకుండా ప్యాన్‌లు అన్ని పని చేసే విధంగా చూడా లని, మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసులును ఆదేశించారు.



## ప్రజా సమస్యల పరిష్కారం కోసం
# కలెక్టర్‌కు వినతి పత్రం

### బిజెపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**కాజీపేట్, అక్షిత న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ సమస్యలు, డి.ఏ బకాయిల చెల్లింపులో ఆలస్యం, భూ భారతి సమస్యలు తదితర ప్రజా సమస్యలపై నిరసన వ్యక్తం చేశారు. బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి



రుద్రమతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న డా, కాళీ ప్రసాద్ రావు, కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ ను కలిసి పలు ప్రజా సమస్యలను వివరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, కార్పొరేటర్లు, జిల్లా కమిటీ సభ్యులు, అనుబంధ మోర్చాల కమిటీ సభ్యులు, వివిధ మండల అధ్యక్షులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల కస్తూర్బా గాంధీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**అలంపూర్,అక్షిత న్యూస్:** అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను శుక్రవారం అత్యవసరంగా తనిఖీ చేశారు. విద్యార్థుల రిజిస్టర్లను పరిశీలించి, మౌలిక సౌకర్యాలు, భోజన నాణ్యతపై శ్రద్ధగా పరిశీలించారు. పాఠశాల తరగతి గదులు, హాస్టల్‌లను సందర్శించిన కలెక్టర్ బోధన విధానాలు, విద్యార్థుల



హాజరు, క్రమశిక్షణ ప్రమాణాలపై అధ్యాపకులతో వివరంగా చర్చించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. హాస్టల్లో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టిన కలెక్టర్ ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలని అధికారులు, అధ్యాపకులకు ఆదేశాలు జారీ చేశారు."విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి మౌలిక సౌకర్యాలు కల్పించాలి. ఏ లోపాలూ ఉండకూడదు" అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మహేందర్ రెడ్డి

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:** మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. గురువారం టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించిన డీసీసీ కమిటీలో మహేందర్ రెడ్డికి ఈ బాధ్యతలు దక్కాయి. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి



సహకరించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జిల్లా నాయకుడు గంగుల వెంకట్ రాజిరెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర శాసనసభలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల తనను ప్రభుత్వ విప్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేస్తానని, అసెంబ్లీలో ప్రభుత్వ విధానాలను సమర్థంగా ముందుకు తీసుకెళ్లడంలో తన వంతు పాత్రను నిబద్ధతతో నిర్వర్తిస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, వాటి పరిష్కారానికి కృషి చేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అదేవిధంగా, మహబూబ్ నగర్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి గారితో చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, విద్య, ఆరోగ్య రంగాల పురోగతిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కూడా ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారికి అభినందనలు తెలియజేస్తూ, ప్రభుత్వ విప్‌గా బాధ్యతలను



సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, శాసనసభ ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, విజయ రామారావు , వేముల వీరేశం, శాసనమండలి ప్రభుత్వ విప్‌లు అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్ , తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు

**నడిగూడెం, అక్షిత న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేద, బడుగు,బలహీన వర్గాల విద్యార్థినీ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న రాష్ట్రంలోని 430 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2026 -27 విద్యా సంవత్సరం నుండి మధ్యాహ్న భోజన పథక అమలుకు బడ్జెట్ కేటాయింపులు చేయడం చాలా హర్షించదగ్గ విషయం. ప్రవేశపెట్టిన మొత్తం బడ్జెట్ 3,24,234 కోట్లు కాగా దీనిలో విద్యారంగానికి 26,674 కోట్ల రూపాయల తో 12.1% బడ్జెట్



కేటాయింపులు చేయడం జరిగింది.

గత సంవత్సరం 23,108 కోట్లు( 7.57%) కేటాయించినప్పటికీ.. ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల కోసం బడ్జెట్లో కొత్తగా రెండు పథకాలు ప్రవేశపెట్టారు. దీనిలో బ్రేక్ ఫాస్ట్ పథకం,మధ్యాహ్న భోజన పథకం అమలుకు బడ్జెట్ కేటాయిం పులు జరిగాయి.

ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగం పట్ల తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని చెప్పవచ్చు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు వెంటనే నెరవేర్చాలి

### జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ గారి పిలుపు మేరకు కొమురం భీం జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలు వెంటనే నెరవేర్చాలని DROకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమనీకి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి గారు పాల్గొన్నారూ,

అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండున్నర సంవత్సరాలు గాడిచిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరకుండా మభ్యపెడుతూ వస్తున్నారని మండిపడ్డారు, రైతు భరోసా డబ్బులు, ప్రధాన మంత్రి పసల్ బీమా పంటల బీమా పథకం అమలు చేసి, రైతు భరోసా నిధులు తక్షణమే విడుదల చేయాలని కోరారు,

తెలంగాణ రైతుల సంక్షేమం కోసం కేంద్ర, ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నప్పటికీ రైతుల జీవన పరిస్థితుల్లో పెద్ద మార్పు కనిపించడం లేదన్నారు,

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని, రైతు ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇవ్వడంతో మా రైతులకు సాగు పైన ఆశ కలిగిందని మా రైతుల బతుకులు మారుతాయని, పంట నష్టం జరిగితే నష్ట పరిహారం వచ్చి మాకు భద్రత ఉంటుందని భావించము. కానీ, ఈ ఏడాది కూడా పథకం అమలు కాకపోవడంతో వానకాలం సీజన్లో అధిక వర్షాల కారణంగా దిగుబడులు తగ్గాయి. పంట రంగు మారి రైతులు పంట అమ్ముకోలేక పోయిన విషయం మీ దృష్టిలో ఉన్నది. మరికొంత మంది రైతులకైతే అకాల వర్షాల వల్ల పంట చేతికందని పరిస్థితి సైతం ఏర్పడింది. ప్రధాన మంత్రి ఫసల్ బీమా అమలు వల్ల, ఒకసారి



ప్రభుత్వం ప్రీమియం చెల్లించిన తరువాత ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రత్యక్షంగా భారీ పరిహార భారం భరించాల్సిన అవసరం తగ్గుతుంది. భీమా సంస్థల ద్వారా రైతులకు నష్టపరిహారం చెల్లించబడుతుంది. రైతులకు పంట సాగు చేయడానికి దైర్యం మరియు నమ్మకం పెరుగుతుంది. నష్టం వచ్చినా బీమా ద్వారా కొంత భరోసా ఉంటుందనే విశ్వాసం కలుగుతుంది. అంతేగాక, అప్పుల భారాన్ని తగ్గించుకోవచ్చు. బ్యాంకులు కూడా రైతులకు రుణాలు ఇవ్వడంలో ముందుకు వస్తాయి. మా రైతుల ఆత్మవిశ్వాసం పెరిగి వ్యవసాయ రంగం స్థిరపడుతుందని తెలంగాణ రాష్ట్ర రైతుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వచ్చే వానకాలం సీజన్ నుంచైనా పంటల బీమా పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. రైతు భరోసా ఎకరానికి సంవత్సరానికి 15,000 చొప్పున పెండింగ్ లో ఉన్న బిల్లులు రైతుల ఖాతాలో జమ చేయాలని మరియు రైతు ఋణ మాఫీ 2 లక్షలు తక్షణమే చెల్లించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా స్పోక్ పర్సన్‌గా బచ్చలకూరి నాగరాజు

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం గ్రామానికి చెందిన బచ్చలకూరి నాగరాజు ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్ పర్సన్ గా నియమించారు. కాంగ్రెస్ పార్టీ పది సంవత్సరాలు ప్రతి పక్షంలో ఉన్న సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాల చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా ఎన్నో పోరాటాల చేశారు. నాగరాజు విశేష



కృషిని గుర్తించిన టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా స్పోక్ పర్సన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బచ్చలకూరి నాగరాజు మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన మంత్రి పొంగులేటికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుకి జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
శనివారం । 21 । మార్చి । 2026




# ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉద్యోగులపై వేధింపులు ఆపాలి

## -టీజీఈ జేఏసీ డిమాండ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో కొందరు కార్పొరేటర్లు తమ రాజకీయ స్వార్థం కోసం ఉద్యోగుల విధుల్లో అనవసరంగా జోక్యం చేసుకుంటూ వారిని వేధింపులకు గురి చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు కార్మికులు మరియు పెన్షనర్ల జేఏసీ తీవ్రంగా ఖండించింది. టీజీఈజేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జేఏసీ నాయకత్వం ఖమ్మం మున్సిపల్ కమిషనర్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ కార్పొరేషన్ గడువు మే 7 2026తో ముగియనున్న నేపథ్యంలో రాబోయే ఎన్నికల్లో ప్రయోజనం పొందేందుకు కొందరు కార్పొరేటర్లు రహస్య ఎజెండాతో పనిచేస్తున్నారు.

ముఖ్యంగా హౌస్ ట్యాక్స్ వసూళ్లలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్న మేనేజర్ ఎ.సుధాకర్‌ను లక్ష్యంగా చేసుకుని తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారు.

కార్పొరేటర్లు తెల్ల కాగితాలపై సంతకాలు సేకరించి వాటిని తప్పుడు ఫిర్యాదుల కోసం వాడుకుంటున్నారని కొన్ని సంతకాలు ఫోర్జరీ చేసినట్లు కూడా అనుమానాలు ఉన్నాయని జేఏసీ నేతలు ఆరోపించారు.గత ప్రభుత్వ మద్దతుదారులైన కొందరు కార్పొరేటర్లు గతంలోనూ సుధాకర్‌పై తప్పుడు ఆరోపణలు చేసి ఆయన సస్పెన్షన్‌కు కారణమయ్యారు. అయితే ప్రభుత్వ విచారణలో ఆ ఆరోపణలన్నీ అవాస్తవాలని తేలడంతో ఆయన తిరిగి విధుల్లో చేరారు. రాజకీయ జోక్యం వల్ల ఉద్యోగులలో భయాందోళనలు నెలకొన్నాయని ఇది మున్సిపల్ పాలనను మరియు అభివృద్ధి పనులను కుంటుపరుస్తోందని జేఏసీ ఆవేదన వ్యక్తం చేసింది.

### జేఏసీ డిమాండ్లు

కార్పొరేటర్లు సమర్పించిన తప్పుడు ఫిర్యాదులపై తక్షణమే పూర్తిస్థాయి విచారణ చేపట్టాలి.

రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా బదిలీలు కేవలం నిబంధనల ప్రకారమే జరగాలి.

విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు తప్పుడు ఆరోపణల నుండి పూర్తి రక్షణ కల్పించాలి.

ఈ సమస్యను మేయర్ ఉద్యోగులకు కార్పొరేటర్స్ మధ్య ఉన్న భేదాభిప్రాయాలు తొలగింపజేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని జేఏసీ నాయకత్వం విజ్ఞప్తి చేసింది. సమస్య పరిష్కారం కానట్లయితే రాష్ట్ర స్థాయి టీజీఈ జేఏసీ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని నేతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి జెడ్ఎస్ జైపాల్ విజయ్ కుమార్ ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్ జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్ టీఎన్జీవోస్ మున్సిపల్ ఫోరం ఎంప్లాయిస్ అధ్యక్షులు సుధాకర్ కార్యదర్శి జి.శ్రీనివాసరావు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బుర్రి వెంకటేశ్వర్లు మున్సిపల్ ఫోరం నాయకులు పాల్గొన్నారు.

# గొట్టిపర్తిలో మహానీయుల విగ్రహాల పోరాటం విజయవంతం

**శాంతియుత ఉద్యమంతో జగ్జీవన్ రామ్ విగ్రహ పునః ప్రతిష్టాపన**

**అన్ని వర్గాల ఐక్యతతో సాధించిన శాంతియుత న్యాయ పోరాటం**

**తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న**





**నాగారం, అక్షిత న్యూస్:** మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో మహానీయుల విగ్రహాల కోసం సాగిన పోరాటం విజయవంతం జరిగిందని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అక్రమాలు, అన్యాయాలు నేను ఎలాంటి పిలుపు లేకుండానే గమనించాను. ఆ సమయంలో మా గ్రామానికి చెందిన మాదిగ జాతి యువకులు, విద్యావంతులు, అలాగే బిసి, అగ్రవర్ణాలకు చెందిన మిత్రులు నన్ను సంప్రదించి మహానీయుల గౌరవం కోసం మీరు రావాలి, మీరు ముందు ఉండాలని, మీ వెంట మేముంటాం అని నాపై నమ్మకం ఉంచారని తెలిపారు. వారు నాపై ఉంచిన ఆ విశ్వాసం నాకు ఒక బాధ్యతగా అనిపించింది, ఇది కూడా నా బాధ్యత అని భావించి నేను ముందుకు వచ్చానని అన్నారు. మహానీయుల కోసం నేను గతంలో చేసిన పోరాటం, నా ఆశయాలు గుర్తు చేసుకొని ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ముందడుగు వేశానని తెలిపారు. ఈ ప్రయత్నంలో నాతో పాటు మా జాతి సోదరులు, ముఖ్యంగా యువత, విద్యావంతులు, నన్ను బాగా అర్థం చేసుకున్న నా స్నేహితులు నాకు అండగా నిలిచారని తెలిపారు. అనేకమంది రాజకీయ నాయకులు కూడా మాకు మద్దతు ఇవ్వటం జరిగిందని, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు న్యాయం పక్షాన నిలబడి స్పష్టమైన నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఎక్కడైతే బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని తొలగించారో, మా శాంతియుత పోరాటం ఫలితంగా అదే స్థలంలో ఆ మహనీయుని పూర్తి విగ్రహాన్ని మళ్లీ ప్రతిష్టించడానికి మా జాతి గర్వంగా భావిస్తుందని, ఇది పూర్తిగా మా అందరి విజయమని అన్నారు. ఈ పోరాటంలో ముఖ్యంగా చెప్పాల్సింది ఏమిటంటే, ఎలాంటి అల్లర్లు, ఉద్రిక్తలుకు తావు ఇవ్వకుండా, పోలీసు శాఖ సహకారంతో సమస్యను జ్ఞానవంతంగా పరిష్కరించు కోవడం జరిగిందన్నారు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా కూడా మా సమస్యను ప్రజలకు చేరవేసి కీలకపాత్ర పోషించిందని అభినందించారు. మహానీయుల కోసం చేసిన పోరాటం కేవలం ఒక సంఘటన కాదు, అది సమాజ గౌరవానికి సంబంధించినదని, తెలిసి తెలియక చేసే చర్యల వల్ల మహానీయులకు, మన జాతికి అప్రతిష్ట కలగకూడదని, అందుకే ఇలాంటి విషయాల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ విజయానికి సహకరించిన గ్రామ ప్రజలు, యువత, రాజకీయ నాయకులు, పోలీసు వ్యవస్థ, మీడియా మిత్రులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు.



## నూతన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:**

నారాయణపేట జిల్లాకు ఇటీవల నూతనంగా నియమితులైన జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్ ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


ఈ సందర్భంగా అధికారులు జిల్లా పరిపాలన,శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై పరస్పరం చర్చించుకున్నారు. జిల్లాలో చట్టవ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంతో పని చేసి జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం దిశగా పరిపాలన మరియు పోలీస్ శాఖలు సమిష్టిగా కృషి చేస్తామని నూతన కలెక్టర్ నాయకత్వంలో జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు.

# లక్ష్యం దిశగా యువత పయనించాలి

### పోలీస్ కానిస్టేబుల్,ఆర్మీ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం

**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:**

వారియర్స్ డిఫెన్స్ అకాడమీ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట వారి సౌజన్యంతో గత సుమారు 5 ఏళ్ల నుంచి ఆర్మీ,అగ్ని వీర్, పోలీస్ కానిస్టేబుల్ ఉచిత శిక్షణ తరగతులు,ఫిజికల్ ఫిట్నెస్ శిక్షణ అందిస్తూ






వస్తున్నారు.ఇక్కడ శిక్షణ తీసుకున్న ఎంతోమంది నిరుద్యోగ యువత రక్షణ రంగంలో పోలీసు ఉద్యోగాలు సాధించారు.ఈ ఏడాదికి గాను నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వేద సరస్వతి జూనియర్ కళాశాల లో వారియర్స్ డిఫెన్స్ అకాడమీ... లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట వారి ఆధ్వర్యంలో ఉచిత క్లాసులను ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. సమయం వృధా చేయకుండా సద్వినియోగం చేసుకొని లక్ష్యం దిశగా యువత కష్టపడి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.వారియర్స్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఆంజనేయులు ఆర్మీ మాట్లాడుతూ.. శిక్షణా తరగతుల నిర్వహణ కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట అధ్యక్షురాలు లయన్ సరితా హరినారాయణ భట్టాడ్, లయన్ రవికుమార్ గౌడ్,శ్రీ వేద సరస్వతి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ శేషమ్మ సహకారం అందించడం జరిగిందన్నారు.జిల్లా లో నిరుద్యోగ యువతి యువకులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బాలు,చక్రి, రాము తదితరులు పాల్గొన్నారు.